# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 12, ఫిబ్రవరి, 2015

ముఖ్య కార్యదర్శుల సమావేశం మధ్యాహ్నపు సెషన్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పలు నిర్ణయాలు తీసుకున్నారు.

★ తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛ్‌భారత్ కార్యక్రమం అమలు చేయాలి. ప్రతినెలా ఒకటవ, మూడవ శనివారాల్లో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాలను నిర్వహించాలి. విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, హాస్పిటల్స్, ఇతర కార్యక్షేత్రాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ఎవరికి వారు బాధ్యత స్వీకరించాలి. విద్యా సంస్థల్లో టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలి.

★ తెలంగాణలో వ్యాపార, వాణిజ్య కేంద్రాలు ఆదివారంతో సహా అన్ని రోజులు తెరిచి ఉంచుకునే వెసులుబాటు కల్పించాలి. ఇందుకోసం అవసరమయితే చట్ట సవరణ చేయాలి. కార్మిక శాఖ ప్రతిపాదనలు పంపాలి. వారమంతా పనిచేసిన వారు ఆదివారాలు షాపింగ్ చేద్దామంటే వీలు కావడం లేదు. ఇదే క్రమంలో వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పనిచేసే వారితో నిర్ణీత సమయం కన్నా ఎక్కువ గంటలు పనిచేయించకుండా చూడాలి. వీక్లి ఆఫ్ విధానం ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలి.

★ ప్రతి సంవత్సరం జూలై మొదటి వారం హరిత హరం వారోత్సవాలు నిర్వహించాలి. పాఠశాల విద్యార్థి నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములయ్యేలా చూడాలి. ప్రజా ప్రతినిధులు హరిత హారం కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలి. మండల, మున్సిపల్ సమావేశాలకు అటవీ శాఖ అధికారులను ఆహ్వానించి సమీక్ష నిర్వహించాలి. తెలంగాణ వ్యాప్తంగా మూడేళ్లలో 230 కోట్ల మొక్కలు పెంచాలి.

★ ప్రతి ఏడాది ఫిబ్రవరి చివరి వారంలో మిషన్ కాకతీయ వారోత్సవం జరపాలి.. ప్రజలందరి భాగస్వామ్యంతో చెరువులను పునరుద్ధరించాలి.

★ ఈ వేసవిలో హుస్సేన్‌సాగర్ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలి. మురికి నీరు హుస్సేన్‌సాగర్‌లోకి చేరకుండా చూడాలి. హుస్సేన్‌సాగర్‌లో పూడిక తీయాలి.

★ ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికి శాఖల వారిగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. వారి జీవన ప్రమాణాలు పెంచేలా ప్రభుత్వ కార్యక్రమాలు ఉండాలి. బిసీల్లోని సంచార జాతులు, అగ్రవర్ణాలలోని పేదలకు కూడా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలి.

★ గృహ నిర్మాణ పథకాన్ని కూడా పకడ్బందీగా అమలు చేయాలి. దీనికి సంబంధించి విధానాన్ని రూపొందించాలి.

★ గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించేలా అధికారులు చొరవ చూపాలి. గ్రామాల్లో వీధి లైట్ల విద్యుత్ పగటి పూట వాడకుండా కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించాలి.

---

సిపిఆర్ఓ టు సిఎం